విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 7, అక్టోబరు 2025

పేదలపెన్నిధి ఆర్.డీ.టీ అభివృద్ధికి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలి

- తాడిపత్రి నుండి శింగనమల హైవేలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలి
- ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర–శింగనమల : ఆర్డీటి సంస్థ ద్వారా పేదలను అభివృద్ధి చేసేందుకు, ఎఫ్‌సిఆర్ఏను పునరుద్ధరించాలని కోరుతూ ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా కుల, మతాలనే భేదాలులేకుండా అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకొనే సంస్థ ఫాథర్ పెర్రర్ స్థాపించిన అర్డీటీ సంస్థ దానికి కూడ మతం అనే రంగు పూసి అభివృద్ధికి ఇతర దేశాల నుండి వచ్చే నిధులు రాకుండా మోకాలడ్డుకొని పేదలభవిష్యత్ నునిర్వీర్యం చేయడమే మోడీప్రభుత్వం ధుర్మార్గమైన అలోచనఇప్పటికైనా అర్డీటీ సంస్థ చేసిన సేవలు గుర్తించి, ఎస్సీ ఎస్టీ ప్రజలు 6000 రూపాయలు కడితే 15 లక్షల విలువ చేసే ఇల్లు నిర్మించి తాళాలు లబ్ధిదారుల చేతికి ఇచ్చిందని ఇలాంటి ఆ సంస్థకు ఎఫ్‌సిఆర్ఏను పునరుద్ధరించక పోతే భవిష్యత్తులో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. అదేవిధంగా శింగనమల నుండి అనంతపురం వెళ్ళుటకు, తాడిపత్రి నుండి శింగనమలకు వెళ్లేందుకు 544డీ హైవేలో రోడ్డు మార్గం లేకుండా చేశారని, తక్షణమే ప్రజా ప్రతినిధులు, హైవే అధికారులు కానీ స్పందించి అండర్ పాస్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హైవే దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ సహాయ కార్యదర్శులు నేసే మధు, చికెన్ భాష రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, బయన్న, నారప్ప, లలితమ్మ, రామ సుబ్బారెడ్డి, నాగభయన్న రామాంజనేయులు ఆదెన్న వెంకటేష్ నాయక్, లక్ష్మమ్మ, నాగలక్ష్మి, దొడ్డేన్న, లక్ష్మా నాయక్, ఆదినారాయణ, రామ సుబ్బారెడ్డి, లలితమ్మ, సాంబశివుడు క్రాంతి, ఆచారి,తదితరులు పాల్గొన్నారు.

వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు.. జేసీ

విశాలాంధ్ర–అనంతపురం టౌన్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జాయింట్ కలెక్టరు శివ నారాయన్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ భవన్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 375 అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు డీఆర్‌ఓ ఏ.మలోలా, డిప్యూటీ కలెక్టర్లు రామకృష్ణారెడ్డి ,ఆనంద్, తిప్పే నాయక్, శ్రీనివాసులు, మల్లికార్జున, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు, హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి ప్రయత్నించాలని ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కురుకుంట హోమియో ఆసుపత్రికి అవార్డు

విశాలాంధ్ర–అనంతపురం: పిఏఎస్ పిఎ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అవార్డులలో భాగంగా కురుగుంట లోని ప్రభుత్వ హెూమియో వైద్యశాల (ఆయుష్) ఉత్తమ స్వచ్ఛ ఆసుపత్రి అవార్డు' పురస్కారానికి ఎంపికైంది. ఈ సందర్భంగా సోమవారం అనంతపురం అలెగ్జాండర్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఎంపీ అంబటి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆయుష్ వైద్యాధికారి ప్రభావతి అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పచ్చదనం పరిసరాల పరిశుభ్రతే ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన వంటి పలు అంశాల్లో వైద్యాధికారులు, సిబ్బంది విశేష కృషి చేస్తున్నా రన్నారు. ఈ ఆసుపత్రిలో దీర్ఘ కాలిక వ్యాదులకు చక్కటి చికిత్స అందించడం వీటన్నింటిని గుర్తించి ప్రభుత్వం అవార్డు ప్రకటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆ శాఖ వైద్యాధికారి జె.ప్రభావతి ప్రోత్సాహకరంగా సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

సుప్రీం కోర్టు సీజేఐపై దాడి హేయం

- బీజేపీ పాలనలో అన్ని వ్యవస్థలు ఛిద్రం
- దాడి చేసిన నిందితుడిపై చర్యలు తీసుకోవాలి
- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఐఏఎల్ జాతీయ నాయకులు జె. రాజారెడ్డి



విశాలాంధ్ర–బ్యూరో అనంతపురం: సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయిపై మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఐఏఎల్ జాతీయ నాయకులు జె.రాజారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి దుర్మార్గులు ప్రజాస్వామ్యానికి చీడ పురుగులని బీజేపీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటివరకు ధ్వంసం చేస్తూ వచ్చారని ఇలాంటి దుర్ఘటనను ప్రజా సంఘాల నాయకులు ముక్త కంఠంతో ఖండించాలని పిలుపు నిచ్చారు. దేశంలో ఇలాంటి దుస్థితి రాకుండా ఉండాలంటే..

ఈ దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజారెడ్డి డిమాండు చేశారు.దేశ అత్యున్నత స్థాయి పదవుల్లో ఉన్న వారిని కాపాడాల్సిన అవసరం ప్రజాస్వామ్య వాదులకు ఉందన్నారు.

ఆసుపత్రిలో వినాయకుడికి విగ్రహాన్ని ప్రతిష్టించడం శుభపరిణామం

–డీ.ఎం.హెచ్.ఓ భ్రమరాంబికా దేవి

విశాలాంధ్ర–రాప్తాడు : స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వినాయక స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించడం శుభ పరిణామమని డీఎంహెచ్ఓ డాక్టర్ భ్రమరాంబికా దేవి అన్నారు. డాక్టర్ శివకృష్ణ ఆధ్వర్యంలో పురోహితుడు వాసుదేవరావు వేదమం త్రోచ్ఛరణల నడుమ సోమవారం వినాయకుని విగ్రహానికి సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. ముఖ్య అతిథి డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వ్యాధి గ్రస్తులు డాక్టర్‌కు చూపిస్తే ఉపశమనం కలిగి సగం వ్యాధి తగ్గుతుందనే నానుడి ఉందని, తదుపరి దేవునిపై భారం వేస్తారని.. ఈ సందర్భంగా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చి వెళ్లే ప్రజలు వినాయకునికి మొక్కులు తీర్చుకుని వెళ్లేందుకు డాక్టర్ శివకృష్ణ చొరవ తీసుకొని విగ్రహం పెట్టించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమేజెస్ డాక్టర్ యుగంధర్, డీపీఎంఓ శ్రీనివాసరెడ్డి తహశీల్దార్ పి.విజయకుమారి, ఎంపీడీఓ బి.విజయలక్ష్మి, మండల కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్క ఇంట స్వదేశీ వస్తువులను ఉపయోగించండి..

విశాలాంధ్ర–తాడిపత్రి: ప్రతి ఇంట స్వదేశీ వస్తువులను ఉపయోగించండని బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లన్న గారి రామాంజనేయులు, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో ఆత్మ నిర్మల్ భారత్ జిల్లా సన్నాహక కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి పాల్గొన్నారు. మొదటగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, భరతమాత, దీన దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాలవేసి, దీప ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుకర్ జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువుల్ని వాడి, చేతి వృత్తిదారులకు చేయూతనివ్వాలన్నారు. గాంధీ జయంతి, దసరా పండుగ పురస్కరించుకొని రాష్ట్రంలో ప్రతి జిల్లా నందు ఖాదిసంత ఏర్పాటు చేశామన్నారు. ఖాదీసంతా నందు ఎంతమంది చేనేత మగ్గాల నుంచి నేసిన ఖాదీ వస్త్రాలు చేతి వృత్తిదారులు తయారు చేసిన వస్తువులను ఖాదిసంతలో ఏర్పాటు చేసి వారికి చేయూతనిచ్చామన్నారు. కావున ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ అనే నినాదంతో ప్రతి బిజెపి కార్యకర్త ముందుండి ప్రతి ఇంటికి స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు రాష్ట్ర మోర్చల సేల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ బిజెపి నాయకులు పైలా నర్సింహయ్య పాల్గొన్నారు.

తాళ్లకెర, ఉంతకల్లు, యాడికి, పెద్ద ముష్టూరు గ్రామాలకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ అవార్డులు

విశాలాంధ్ర–గుమ్మగట్ట : అనంతపురం కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా సోమవారం మండలం లోని తాళ్లకెర గ్రామానికి చెందిన రోజా, పూజా, మానస గ్రామైక్య సంఘాలకు గానూ ఉత్తమ విలేజ్ ఆర్గనైజర్లుగా నాగేంద్రమ్మ, రాధిక, స్వర్ణలతలకు కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నారాయణస్వామి, గ్రామ సంఘం లీడర్లు, యానిమేటర్లు పాల్గొన్నారు.

ఉంతకల్లుకు అవార్డు

విశాలాంధ్ర–బొమ్మనహాళ్ : జిల్లా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పునస్కారాలకు ఉంతకల్లు గ్రామపంచాయతీ ఎంపికైంది, అలాగే గ్రీన్ అంబాసిడర్ కొల్లాపూరీ ఉత్తమ గ్రీన్ అంబాసిడర్ గా ఎంపికయింది. సోమవారం అనంతపురం అలెగ్జాండర్ హెూటల్లో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఎంపీ అంబిక లక్ష్మి నారాయణ చేతుల మీదుగా ఎంపీడీవో విజయ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి పల్లవి, సర్పంచ్ ముక్కన్న, అవార్డును స్వీకరించారు. అలాగే ఉత్తమ గ్రీన్ అంబాసిడర్ కొల్లాపూరీ ఉత్తమ అవార్డు స్వీకరించారు. చెత్త సంపద కేంద్రంలో పలు అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం అవార్డు ప్రకటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. గ్రామానికి అవార్డు రావడంతో అధికారులను గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

యాడికి పంచాయతీకి ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర–యాడికి : యాడికి గ్రామపంచాయతీ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర గాను జిల్లా కేంద్రంలో సోమవారం అనంతపురం జిల్లా ఎంపీ అంబికా కృష్ణ జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ చేతుల మీదుగా యాడికి సర్పంచ్ పందు అనురాధ, డిప్యూటీ ఎంపీడీవో ఇన్చార్జ్ పంచాయతీ ఈవో శశికళ ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్నారు. యాడికి గ్రామపంచాయతీ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా గ్రామపంచాయతీ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు డిఆర్ఓ మల్లోల జెడ్పీ సీఈవో శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ విలేజ్‌గా ఎంపికైన పెద్ద ముష్టూరు

విశాలాంధ్ర–ఉరవకొండ : మండలంలోని పెద్ద ముష్టూరు గ్రామం స్వచ్ఛ విలేజ్, స్వచ్ఛ ఆర్గనైజేషన్ స్వచ్ఛ గ్రామ సంఘం అవార్డుకు ఎంపికైంది. సోమవారం అనంతపురం సప్తగిరి సర్కిల్లో ఉన్న అలెగ్జాండర్ హెూటల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు - 2025లో భాగంగా జిల్లా స్థాయి అవార్డుల సెర్మనీ నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ముష్టూరు గ్రామాన్ని స్వచ్ఛ ఆర్గనైజేషన్ గ్రామంగా ఎంపిక చేసి సంబంధిత అధికారులకు అవార్డును ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డీఆర్ఓ ఏ.మాలోల, జడ్పి సిఈఓ శివశంకర్, డీపీఓ నాగరాజునాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో కోటి 87 లక్షల అవినీతిని గుర్తించిన తనిఖీ బృందం

విశాలాంధ్ర–శెట్టూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 18 వ రౌండ్ ప్రజా వేదిక పీడి సలీం బాషా, అడిషనల్ పీడీ సుధాకర్ రెడ్డి, విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు 2024 -25 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం కింద 13 కోట్ల,40 లక్షల 64 వేల విలువైన పనులు జరగక మొత్తం కోటి, 87,82 055 లక్షలు దుర్వియోగమైనట్లు సామాజిక తనిఖీ బృందం తమ పరిశీలనలో గుర్తించి బహిరంగ వేదికకు నివేదించింది. అధికారులు మాత్రం రికవరీ 1,03,058 లక్షలు రికవరికీ అధికారులు ఆదేశించారు మండల ఉపాధి సిబ్బందికి 2,56,500 అపరాధ రుసమ విధించారు 33, లక్షల సంబంధించిన పనులు పరిశీలించాలని సూచించారు 35,లక్షల 32 వేల విలువైన పనులకు సంబంధించిన ఫోటోలు ఇతర వివరాలు ఉపాధి సిబ్బంది చూపడంతో ఆ మొత్తాన్ని అధికారులుడ్రాప్ చేశారు అధికారులు తెలియజేశారు ఉపాధి హామీ పనులు పర్యవేక్షణలో లోపంతోని అధికంగా నిధులు దుర్వినియోగం అయినట్లు బహిరతం చేశారు ఉపాధి పనుల వద్ద ఆయా గ్రామాల్లో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయలేదని జిల్లా అధికారులు అగ్రహారం వ్యక్తం చేశారు ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్ ప్రతిఒక్కరు కూడా ఫీల్డ్ విజిట్ చేయాలని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం వల్లనే తప్పిదాలు జరుగుతున్నామన్నారు భవిష్యత్తులో ఇలాంటివి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎం సత్యనారాయణ, ఎస్ఆర్పి నీలకంత ఏపీవో నీరజ, ఈసీ రమణ, భారతి, డీఆర్పీలు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ ..

విశాలాంధ్ర–కూడేరు : కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పుష్పవతి అనంతపురం జిల్లాలో శనివారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో స్టేట్ కాంపిటీషన్,కి అర్హత సాధించినట్లు పాఠశాల పిడి అక్కులప్ప విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండిపుష్పవతి స్టేట్ కాంపిటీషన్‌కి అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు అమ్మాయిని అభినందించారు.

ఆదర్శ పాఠశాలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

విశాలాంధ్ర–పుట్లూరు: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని పాఠశాల ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా అవార్డు అందుకున్నట్లు చెప్పారు. ఈ అవార్డు సాధనకు సహకరించిన పాఠశాల సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు, ఆయాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పట్టు కేశవ పిళ్లై పాఠశాలకు అవార్డు

విశాలాంధ్ర–గుత్తి : గుత్తి కోట ఉన్నత పాఠశాల స్వచ్ఛ పాఠశాల స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డుకు ఎంపికైంది. కలెక్టర్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, డీఈఓ చేతుల మీదుగా సోమవారం అవార్డును ప్రశంసపత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యా యులు వి.ఎం సుభాన్ స్వీకరించారు. పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదుకు 25 వరకు గడువు

విశాలాంధ్ర–శింగనమల: ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల నమోదు గడువు ఈనెల 25వ తేదీ వరకు పొడిగించారని, కావున మండలంలోని రైతులు తాము సాగు చేసిన పంటలను సంబంధిత వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. వరి, మొక్కజొన్న, వేరుశనగ, కంది పత్తి తదితర పంటల కొనుగోలుకు, ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరని, కావున రైతులు అందరూ మీ గ్రామ రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని కోరారు.

ఆరోగ్య కేంద్రం ల్యాబ్ రికార్డుల తనిఖీ

విశాలాంధ్ర–యాడికి : చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ఆరోగ్య కేంద్రం ల్యాబ్ లోని రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతికి రికార్డులను సక్రమంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి జ్వరమని వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగీ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా విషజ్వరాలపై రక్త పరీక్షలు చేయాలన్నారు. సూపర్వైజర్ ఎంపీ నారాయణ ఎంఎఫ్ 2 డైరీ పరిశీలించి గ్రామంలో మెయిల్ అసిస్టెంట్ అందరూ తప్పక వారికి నిర్దేశించిన గ్రామాలలో నెలకు 20 రక్తపూతలు తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో లక్ష్మన్న సూపర్వైజర్ ఎంపీ నారాయణ ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతి పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర–బొమ్మనహాల్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలు, సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అక్టోబర్ 19 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీవో విజయభాస్కర్, తహసిల్దార్ మునివేలు పేర్కొన్నారు. సోమవారం బొమ్మనహల్ మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాలు, గ్రామ సంఘాలు, గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి జీఎస్టీ పన్నులు తగ్గింపు వల్ల నిత్యవసర వస్తువులు దదలు తగ్గిన విషయాన్ని వివరించాలన్నారు. వ్యవసాయం, ఇతర వృత్తుల వారికి సంబంధించి రైతు సేవ కేంద్రాల్లో ట్రాక్టర్ ర్యాలీలు, వ్యవసాయ యంత్రాల ప్రదర్శన ద్వారా తగ్గింపు గురించి అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో వ్యాసరచన, పెయింటింగ్, పోటీలు నిర్వహించాలన్నారు. అక్టోబర్ 19న దీపావళి నిర్వహించాలని తెలిపారు. ఎంఈఓ మల్లికార్జున, వ్యవసాయ అధికారి సాయికుమార్, ఏపీఎం గంగన్న, ఏపీఓ లక్ష్మీకాంత బాయ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిన్నంపల్లి విద్యార్థికి రాష్ట్రపతి అవార్డు

విశాలాంధ్ర–శెట్టూరు: మండల పరిధిలో చిన్నంపల్లి గ్రామానికి చెందిన ముమ్ముల ఈశ్వరప్ప, రత్నమ్మ దంపతులు పెద్ద కుమారుడు పృథ్వీరాజ్ సాధారణ కుటుంబంలో పుట్టినా కుటుంబ సభ్యుల ఆశలకు అనుగుణంగా విద్యలో రాణిస్తూనే తనలోని సేవా దృక్పథానికి పదును పెట్టాడు. ముమ్ముల పృథ్వీరాజ్, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం(వీఎస్ యూ)లోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ద్వారా సేవలకు శ్రీకారం చుట్టారాయన. ఆయన గత ఏడాది రాష్ట్ర అవార్డుకు, ఈఏడాది జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు ప్రజలు అభినందన తెలియజేశారు పృథ్వీరాజ్ చిన్నంపల్లి గ్రామాన్ని జాతీయ గుర్తించేలా చేయడం చాలా సంతోషంగానే ఇలాంటి అవార్డులు మరెన్నో రావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

నేడు ఉరవకొండకు ఆర్థిక మంత్రి

విశాలాంధ్ర–ఉరవకొండ: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం ఉరవకొండకు రానున్నారు. ఉదయం 11 గంటలకు స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

వీరశైవ సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం

విశాలాంధ్ర–కణేకల్లు: స్థానిక శ్రీ చిక్కనేశ్వర కళ్యాణ మండపంలో వేలూరు మరియప్ప , టీ.ఎం. మృత్యుంజయ శాస్త్రి, హెచ్ఎం విశ్వనాథ్ శాస్త్రి, యువరాజ్ గౌడ్ ల ఆధ్వర్యంలో వీరశైవ సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం సోమవారం జరిగింది. సభ్యులు జగత్ జ్యోతి శ్రీ బసవేశ్వరుని విగ్రహ ప్రతిస్థాపన గురించి సభ్యుల సలహాలను తీసుకున్నారు. సమావేశానికి కుమార్ గౌడ, శరబణ గౌడ, మంజునాథ్, జగదీష్, తిప్పే స్వామి, పెండేకల్లు నాగరాజు వీరశైవ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

బాలిక విద్యాభ్యాసానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర–డి.హీరేహాళ్ : బ్రహ్మ సముద్రం మండలం గుండి గానపల్లి గ్రామానికి చెందిన బోయ ఆంజనే యులు కూతురు జి. హేమలత ప్రకాశం జిల్లా మార్కాపురం, చైతన్య కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో బి.ఎస్సి నర్సింగ్ మూడో చదువుతోంది. తల్లి తండ్రి ఇద్దరినీ కోల్పోయి వదిన సహకారంతో చదువును కొనసాగిస్తున్న నేపథ్యంలో ఇటీవలే వదిన చనిపోయింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ముందుకు కొనసాగలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మురడి గ్రామంలో గల బంధువుల ద్వారా విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం చేయాల్సిందిగా కోరిన నేపథ్యంలో కళ్లెంగ్రామం బాల మేధావి ఉపాధ్యాయ బృందం ముందుకొచ్చింది. హేమలతకు భరోసా నిచ్చి పాఠశాలలోని ఉపాధ్యాయులంతా ఒకరోజు వేతనం రూ.18 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. తనకు ఆర్థిక సహాయాన్ని అందించిన బాల మేధావి యాజమాన్యా నికి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కరస్పాం డెంట్ యం.వన్నూర్ స్వామి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పబ్లిక్ స్థలాలను లీజుకు ఇవ్వాలి

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పబ్లిక్ స్థలాలను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లీజుకు ఇవ్వాలని గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తీర్మానం చేశారు. సోమవారం ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ అత్యవసర సమావేశం సర్పంచ్ మీనుగా లలిత అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్ మాట్లాడుతూ ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గతంలో కొన్ని పబ్లిక్ స్థలాలను నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చినట్లు కొందరు సామాజిక కార్యకర్తలు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారని, దానిపై విచారణ చేయాలని లోకాయుక్త కమిషనర్‌కు జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించగా వారి ఆదేశాలతో గ్రామ పంచాయతీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు వార్డు సభ్యులకు తెలియజేశారు వార్డు సభ్యులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడెక్కడ పబ్లిక్ స్థలాలు ఇచ్చారు ప్రస్తుతం అక్కడ పురోగతి ఉందా లేదా పరిశీలించి అవసరం అయిన వాటికి మాత్రమే లీజుకి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలనిఇ తీర్మానం చేశారు.

సాగు భూమికి పట్టాలు మంజూరు చేయండి

సీపీఐ, వ్యకాసం డిమాండ్

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండలంలోని ఇనగలూరుకు చెందిన దళిత మాదిగ నిరుపేద కుటుంబాలు సాగు చేసుస్తున్న భూములకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప తహసీల్దార్ శ్రీనివాసుల రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ భూమి లేక జీవనోపాధి కోల్పోయిన నిరుపేదలు జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలసపోయినట్లు పేర్కొన్నారు. దీంతో పిల్లల చదువులు అర్ధాంతరంగా నిలిచి పోతున్నాయన్నారు. ఇనగలూరు గ్రామ పొలంలోని వరదరాజులుగుట్ట పరిసరాల్లో ఖాళీగా ఉన్న గుట్ట భూమిని అర్హులైన పేదలకు సాగుభూమి పట్టాలుగా మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, సహాయ కార్యదర్శి రవీంద్ర, మహిళా సంఘం అధ్యక్షులు రత్నా బాయి, అంబేద్కర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐలో అంబేద్కర్ కాలనీవాసుల చేరిక..

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : మండలంలోని ఇనగలూరు అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన పలువురు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప ఆధ్వర్యంలో సీపీఐ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సిపిఐ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప మాట్లాడుతూ... గ్రామీణ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా సిపిఐ నిరంతరం పనిచేస్తుందన్నారు. గ్రామీణ ఉపాధి కూలీల హక్కుల సాధనకు, వ్యవసాయ భూములు లేని పేదలు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యల పరిష్కారానికి సీపీఐ పార్టీ పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, సహాయ కార్యదర్శి రవికుమార్, సుధాకర్, మహిళా సంఘం అధ్యక్షురాలు రత్నాబాయి, అంబేద్కర్ కాలనీవాసులు అంజ నప్ప, రామాంజి, ఈశ్వర్, ఆది, గంగాద్రి, బద్రి, ఓబులప్ప, నాగప్ప, హెల్పర్ చిన్నప్ప, దొడ్డప్ప, కట్నమ్మ, మంగమ్మ, లక్ష్మీదేవి,ఆదిలక్ష్మి,గంగులమ్మ పాల్గొన్నారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

హిందూపురం లీగల్ మెట్రాలజీ అధికారి శివశంకర్

విశాలాంధ్ర-రొళ్ల : ప్రభుత్వ చౌక ధాన్యపు దుకాణాల్లో షాపు యజమానులు కార్డు దారులకు నిత్యవసర నరుకులు పంపిణీ సమయంలో తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హిందూపురం లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో చౌక ధరల దుకాణ యజమానుల వద్ద ఉన్న తూనికలు, కొలతలను తనిఖీ చేసి పరిశీలించి సీల్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 26 చౌక ధరల దుకాణం డీలర్ల దగ్గర ఉన్న తూనిక కొలతల పరికరాలను పరిశీలించి సీల్ వేశామని అనంతరం ఎఫ్ఫి షాప్ డీలర్లకు పలు సలహాలు సూచనలు అందించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న నిత్యవసర సరుకులు బియ్యం కందిపప్పు చక్కెర వాటిని కార్డుదారులకు సమయానికి అందు బాటులో ఉండి సరైన తూకంతో సక్రమంగా అందించాలన్నారు వినియోగదారుల నుండి ఫిర్యాదు అందరాదన్నారు. కార్డుదారు లతో మర్యాదగా మాట్లాడాలన్నారు. చౌక ధాన్యపు దుకాణాల వద్దకు వచ్చిన కార్డుదారులకు తగ్గిన జీఎస్టీ ధరలపై వారికి అవగాహన కల్పించాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి,విఆర్ఓలు రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ తగ్గింపును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి తహసీల్దార్ బాలాంజనేయులు, ఎంపీడీవో నటరాజ్ తెలిపారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై నాలుగు రోడ్ల కూడలిలో రైతులతో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. జీఎస్టి తగ్గింపు కరపత్రాలను అధికారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టి తగ్గింపు ట్రాక్టర్లకు 40 నుంచి 80 వేల వరకు ధరలు తగ్గాయని వ్యవసాయ పనిముట్లు, ఎరువులు వాటిపైన కూడా జీఎస్టి తగ్గించడం జరిగిందన్నారు. రైతులు వీటిని ఉపయోగించుకోవాలని. ధరలు తగ్గినందున రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎస్.నతీష్ బాబు, పివి రమేష్, విజయ్, రవి, నారప్ప, సూరి, శివ, శ్రీనాథ్, వెంకటేష్, మురళి, వ్యవసాయ సిబ్బంది భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తీవ్ర వర్షాభావం.. నష్టపోతున్న రైతాంగం

- పూర్తిగా ఎండిపోయిన వేరుశనగ పంట
- ఖర్చులు అధికం.. ఆదాయం శూన్యం

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని రైతుల పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని దీనస్థితిలో ఉంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాలు ఆశించిన స్థాయిలో బాగానే కురవడంతో రైతులు రెట్టింపు ఉత్సాహంతో వేరుశనగ పంటను సాగు చేశారు. అయితే రాను రాను వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పంట క్రమంగా దెబ్బతింటూ వచ్చింది. పంట చేతికి వచ్చే సమయంలో దాదాపు నెల రోజులుగా వరుణుడు కరుణించకపోవడంతో ఉన్న అరకొర పంట కూడా చేతికందని పరిస్థితి నెలకొంది.ఒకవైపు తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల కారణంగా వేరుశనగ పంట పూర్తిగా ఎండిపోవడంతో విధి లేని పరిస్థితుల్లో రైతులు ఉన్న అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేసి ట్రాక్టర్లతో ఎద్దుల నాగలితో వేరుశనగ పంటను దున్నిస్తున్నారు. దీంతో ఉన్న అరకొర కాయలు కూడా భూమిలోకి పోతున్నాయని దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 2014.. 2019 మధ్యకాలంలోని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పరిస్థితిని గమనించి వేరుశనగ పంటను కాపాడేందుకు పైపుల స్ప్రింక్లర్లు రైన్ గన్ లను రైతులకు ఉచితంగా అందజేసి రైతులను గట్టెక్కించడం జరిగింది. అప్పట్లో రైతులు కాస్త ఊరట చెందిన విషయం విధితమే. ప్రస్తుతం కూడా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. రైతుల దుస్థితిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యవసాయశాఖ మంత్రి అచ్చం నాయుడు రైతుల అభివృద్ధిని సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు అవసరమైన స్ప్రింక్లర్ పైపులు రైన్ గన్లు ఉచితంగా అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మారుమూల గ్రామాలకు కూడా వైద్య సేవలు

ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: మారుమూల గ్రామాలకు కూడా వైద్య సేవలు అందేలా చర్యలు చేపడతామని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం తుమ్మల గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి నూతనంగా నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఆ తర్వాత ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నిర్వహించిన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలో రైతు సేవా కేంద్రం. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మాణాలు జరిగాయన్నారు. ఈ విషయాన్ని మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లగానే.. వాటిని త్వరితగతిన పూర్తి చేసి ఇవాళ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల డబ్బును దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకునే విధంగా భవనాలను నిర్మించారన్నారు. మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలకు కూడా వైద్య సేవలు అందించే విధంగా ఇలాంటి హెల్త్ సెంటర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రెండు, మూడు గ్రామాలకు ఒకచోట హెల్త్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నారని చెప్పారు. అర్హులైన వారికి ఇళ్లు మంజూరవుతాయని వారు తెలిపారు. మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పక్కదారి పట్టించి దుర్వినియోగం చేశారన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు అలాగే రైతు సేవా కేంద్రాలు ఎక్కడికక్కడ అసంపూర్తిగా మిగిల్చిపోయారన్నారు. వీటన్నింటిని తిరిగి ప్రారంభించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ ఏడాదిలో 1200 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

ఒక్కో ఆరోగ్య కేంద్రానికి రూ.55 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అందించే బిఎస్సి నర్సింగ్ చేసిన సిబ్బందికి ప్రత్యేకంగా ఒక గదిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు పెద్దఎత్తున హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేసి 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు ఉచితంగా అందిస్తు న్నట్లు తెలిపారు ప్రతిరోజు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చేసుకోవాలని సూచించారు. జీఎస్టీ గతంలో నాలుగు స్లాబులుగా ఉండేదని... వాటిని రెండు స్లాబు లకు తగ్గించడం వలన అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. జనసేన నేత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ పలువురు అధికారులు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

చేనేతలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల కేంద్రంలోని షిరిడీ నగర్‌లో చేనేత కార్మికుల సమావేశం నిర్వహించారు. జిల్లా నాయకులు శీలా నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన చేనేతలకు 200 యూనిట్లు మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని నేటికి రెండు నెలలు కావస్తున్నా కార్యరూపం దాల్చలేదని విద్యుత్ అధికారుల దగ్గరికి వెళ్లినా జీఓ.ఎంఎస్ నెం-44 కాపీ చూపిస్తే అడిగితే మాకు ఇంతవరకు ఎలాంటి జీఓ ప్రభుత్వం నుండి రాలేదని వారు చెప్పడం జరిగిందన్నారు. 2018 సం"లో చేనేతలకు100 యూనిట్ల ఉచిత విద్యుత్ మాత్రమే నేటికీ అమలు అవుతుందని ఇంతవరకు 200 యూనిట్ల ఉచిత ఆచరణకు నోచుకోలేదు. కావున తొందరలోనే 200 ఉచిత విద్యుత్ అమలు చేయాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి చేనేత మంత్రి సవితమ్మకు డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు దేవాంగ వెంకటేశులు మంతూరి ఈశ్వర్ పురుషోత్తం కుమ్మర కిష్టప్ప సంజీవప్ప శ్రీరాములు గోవిందప్ప రమేష్ పటేకర శ్రీనివాసులు పాల్గొన్నారు.

గిరిజన మహిళ హోంగార్డు ప్రియాంకకు న్యాయం చేయాలి...

వేధించిన కారు డ్రైవర్లు మైనుద్దీన్, షఫీలపై చర్యలు తీసుకోవాలి...

పోలీస్‌స్టేషన్ ఎదుట మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ధర్నా

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా పని చేస్తున్న ప్రియాంకను వేధించిన కారు డ్రైవర్లైన మైనుద్దీన్, షఫీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మాజీమంత్రి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ స్థానిక పోలీస్ స్టేషన్ ముందు వైసిపి నాయకులు కార్యకర్తలతో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ.... మహిళా హోంగార్డు ప్రియాంక పై వేధించిన వారిపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని సీఐ శేఖర్‌ను ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోందని ఆరోపించారు. మహిళా పోలీసుకి పోలీస్ వ్యవస్థ నుంచి రక్షణ లేనప్పుడు సామాన్యులకు ఈ కూటమి ప్రభుత్వంలో ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. మంత్రి సవిత అండతో టిడిపి నాయకులు షఫీ, మైనుద్దీన్ మహిళ పోలీస్ సుగాలి ప్రియాంక వేధిస్తున్నారని సెల్ఫీ వీడియో తీసుకుంటూ కూల్ డ్రింక్ లో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నం చేసిందని, గిరిజన మహిళకు న్యాయం చేయాలని, సిఐ.శేఖర్ దగ్గరకు వెళితే, మహిళా హోంగార్డు పై లేనిపోని నిందలు వేయడమే కాకుండా, మహిళ హోంగార్డును చిన్న చూపు చూస్తున్నాడని,, ఇద్దరు నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలపై దాడులు ఎక్కువవుతున్నా యని, మంత్రి సవిత సొంత ఇలాకాలో మహిళల పట్ల బాధ్యత వహించకుండా, ఒక మహిళ అయ్యుండి నిందితులకు అండగా నిలబడడం సిగ్గుచేటు అన్నారు. మహిళల కోసం దిశ యాప్ ను ఏర్పాటు చేసి మహిళలకు అండగా నిలబడామని, నేడు ఓ పోలీస్ అధికారి ఓ మహిళ పోలీస్ కి మద్దతుగా ఉండవలసిన సిఐ శేఖర్ మహిళలను వేధిస్తున్న షఫీ, మైనుద్దీన్ నిందితులను అరెస్టు చేయకుండా మంత్రి సవిత అనుచరుల మాటలు విని నిందితులకే అండగా నిలబడడం చాలా విడ్డూరంగా ఉందనిన్నారు. మహిళా పోలీస్ సుగాలి ప్రియాంకకి వేధించిన ముద్దాయిలను అరెస్టు చేసి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని తెలిపారు. మండల వైసీపీ నాయకులు, ఎస్టీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గుడిబండ : గుడిబండ గ్రామ సచివాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ అధ్యక్షతన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన పనుల గురించి గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ కరుణాకర్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ లావణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపొందిందని కూలీలకు పనులను కల్పించేందుకు పనులు గుర్తించే కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలోని పనులను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని ఉపాధి కూలీలకు సూచించారు. వలసలను నివారించేం దుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న ఆశయాలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-ధర్మవరం: బ్రిటిష్ సైన్యంతో విరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్నను పూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనాల కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేరంగుల అంజి, మంజుల నరేంద్ర తెలిపారు. సోమవారం పట్టణంలోని సిరికల్చర్ ఆఫీసర్ దగ్గర గల వడ్డే ఓపన్న 179వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు ఓబన్న అని కొనియాడారు. ఆయన జీవితం ఆదర్శనీయం అన్నారు. కార్యక్రమంలో మల్లెల దివాకర్.మల్లెల నారాయణస్వామి, వల్లెపు సుధాకర్, దేరంగుల సూర్యనారాయణ, కుంచపు శేషు. తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

ప్రశంసలు అందజేసిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్

విశాలాంధ్ర-ధర్మవరం: పుట్టపర్తి శిల్పారామంలో జరిగిన స్వచ్ఛ అవార్డ్స్ కార్యక్రమంలో ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ రామలాలిత్యా వారి శిష్య బృందం చే ంద్ర స్వర్ణాంధ్ర నృత్య రూపకం నాట్యం అందరిని అలరాలించింది. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, కలెక్టర్ శ్యాం ప్రసాద్ లు నాట్యం చేసిన విద్యార్థినీలను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ సందేశాన్ని కూచిపూడి స్టైలిలో నటించి సమాజానికి సందేశం అందించినందుకు వారు ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ, రామ లాలిత్య వారు జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా మంచి గుర్తింపు పొందడం జిల్లాకే గర్వకారణం అని తెలిపారు.

ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఆధార్ కార్డును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసుకోవాలని సహాయ కార్మిక శాఖ అధికారి నరేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ధర్మవరం సహాయ కార్మిక శాఖ పరిధిలోని భవన నిర్మాణ కార్మికులందరూ కూడా తప్పనిసరిగా ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాలకు రిజిస్ట్రేషన్ నెంబర్తో అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. 50 రోజులు పని దినాలు దాటిన ఉపాధి హామీ కూలీలకు కూడా భవన నిర్మాణ కార్మికులుగా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మోటార్ ట్రాన్సుపోర్టు అండర్ టాకింగ్ లో వారు కార్మిక శాఖలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

పెళ్లి కాలేదని యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కోటకు చెందిన తొండమల్ల మహేష్ (37) తనకు పెళ్లి కాలేదని, మనస్థాపంతో చనికమైన ఆవేశంలో ఇంట్లోనే చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వన్ టౌన్ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మృతుడు తొండమల్ల మహేష్‌లోని కోటలో ఉంటూ ఎల్పికేపురంలో ఓ దుకాణంలో కూలీగా, నాలుగు సముద్రం గేట్లో సెక్యూరిటీ గాటుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. 15 సంవత్సరాలుగా పెళ్లి కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా, కుదరక పోవటంతో ప్రతిరోజు మనోవేదనకు గురయ్యేవాడు. దీంతో సోమవారం పనికి వెళ్లి వస్తానని తల్లితో చెప్పి వెళ్లిపోయాడు. తిరిగి తల్లిదండ్రులు లేని సమయంలో ఇంట్లోనే ఉరి వేసుకున్నాడు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఆటో ఢీకొని విద్యార్థులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామం వద్ద పుట్టపర్తి నుండి అనంతపురంకి ద్విచక్ర వాహనంలో వెళుతున్న హబీబుల్లా, రాజేష్‌లను ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికులు గమనించి ఇద్దరినీ ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఇరువురిని అనంతపురం ప్రభుత్వా సుపత్రికి తరలించారు. వీరు మంగళకర కాలేజీలో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: రెవెన్యూ డివిజన్ ప్రజల సమస్యలను పరిష్కరించ డమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ముఖ్య లక్ష్యమని ఆర్డిఓ మహేష్ తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఆయా మండలాలలో పరిష్కారం కాని సమస్యలను కూడా తాము పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజా వేదికలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు కూడా హాజరవుతున్నా రని, అత్యవసరమైన, న్యాయపరంగా ఉన్నవి, దీర్ఘకాలికంగా ఉన్న వాటి సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. రెవెన్యూ డివిజన్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైలు ఎక్కబోయి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ధర్మవరం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం రెండులో యశ్వంత్పూర్ టు అహ్మదాబాద్ అనే రైలులో ఎక్కబోయి చిలమత్తూర్ మండలం మొరంపల్లి గ్రామానికి చెందిన కమలాకర్ (40) అక్కడికక్కడే మృతి చెందాడు. జీఆర్పి రైల్వే పోలీసులు మాట్లాడుతూ మృతుడు హిందూపూర్ నుండి కాచిగూడ వెళ్లడానికి యశ్వంత్పూర్ టు అహ్మదాబాద్ అనే ట్రైన్ను ఎక్కడం జరిగిందని. ధర్మవరంలో టిఫిన్ తింటూ, రైలు కదలడంతో, అకస్మాత్తుగా రైలు ఎక్కడానికి వెళ్లి జారిపడి మృతి చెందాడని తెలిపారు. అనంతరం సంఘటన స్థలానికి చేరుకున్న జీఆర్పి పోలీసులు మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

ఉపాధి హామీ గ్రామసభ

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని దుద్దేబండ గ్రామం నందు సోమవారం 2026బి2027 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామసభలలో ఉపాధి హామీ పథకం అమలు కొత్త పనులు ప్రణాళిక వాటి అమలు గురించి ప్రజలతో చర్చించి గ్రామసభల ద్వారా తీర్మానాలు చేయుటకు గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ కృష్ణ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు ఉపాధి హామీ ద్వారా ప్రజలకు ఉపాధి పనులు కల్పిస్తూ ప్రభుత్వానికి నిర్దేశించే పనులను గుర్తించడం మరియు వాటిని చేయించడం ద్వారా గ్రామానికి విలువైన వనరుగా మారడానికి పనులు గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో సంజీవరెడ్డి, రామకృష్ణ, పోతిరెడ్డి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

చిగతుర్పిలో వన్యప్రాణి వారోత్సవాలు

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని చిగతుర్పి గ్రామంలో అటవీశాఖ అధికారులు వన్యప్రాణి వారోత్సవాలను నిర్వహించారు. వన్యప్రాణుల సంరక్షణ,వాటి ఆవశ్యకత,పర్యావరణ సమతుల్యత, అంతరించి పోతున్న జాతుల వల్ల మానవ మనుగడకు పొంచి ఉన్న ప్రమాదంపై గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చాంప్లా నాయక్, బీట్ ఆఫీసర్లు సంజీవ రాయుడు, పద్మావతి, మహాదేవప్ప, వైల్డ్ రేంజ్ వాచర్ లు షౌకత్ బాషా, భీమప్ప, గ్రామస్తులు రంగనాథ్, సర్పంచ్ శివ రుద్రమ్మ హనుమంతరాయప్ప, వసంత్ కుమార్ మధు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-నల్లమాడ : మండలంలోని దొన్నికోట గ్రామంలో సోమవారం గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం జి.శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం పనితీరు సమయపాలన, అంగన్‌వాడీ వర్కర్ల పనితీరుపై విచారించడం జరిగిందన్నారు. అనంతరం ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ ఈకేవైఎస్, ఫీల్డ్ అసిస్టెంట్ పనితీరు సూపర్ సక్సెస్ గురించి వివరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బోధనతో పాటు క్రమశిక్షణ అవసరం

విశాలాంధ్ర-హిందూపురం : విద్యా బోధనలతో పాటు క్రమశిక్షణ, సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో ముఖ్యమని నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఎస్సీఆర్టీ పరిశీలకులు డాక్టర్ వెంకటేశ్వరరావు సూచించారు. గత మూడు రోజులుగా హిందూపురం సమీపంలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న శిక్షణా తరగతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. కాలానుగుణంగా విద్యాబోధన ఉపాధ్యాయులు అలవర్చుకోవా లని, ప్రధానంగా క్షేత్రస్థాయిలో విద్యార్థుల కనుగుణంగా పాఠ్యాంశాలను నేర్పించాలని, అదేవిధంగా బోధనతోపాటు సాంస్కృతిక సాంప్రదాయాలను అలవర్చుకోవాలని, ఇదే తరహాలో విద్యార్థులకు కూడా విద్యార్థులకు కూడా బోధించాలన్నారు. దీనికి తోడు సాంఘిక సంక్షేమానికి సమాజ శ్రేయస్సుకు నూతన ఉపాధ్యాయులు దోహదపడాలని, తమ నడవడిక ద్వారా విద్యార్థులకు కూడా అదే తరహాలో వ్యవహరిస్తారని, అందువల్ల ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో అందుకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరి ముఖ్యంగా ఆహారం నీరు గాలి వంటి విషయాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అన్నారు. నూతన ఉపాధ్యాయులకు గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటు నిస్తోందన్నారు. ఈ శిక్షణలో ఎంఈఓలు గంగప్ప, శేషాచలం, లక్ష్మీదేవి, ఎస్ఆర్ బాబా, భారత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 07, అక్టోబరు 2025

మా భూమిలో నిర్మాణాలు

చేపట్టకుండా కాపాడండి

విశాలాంధ్ర-పెనుకొండ: మా భూమిలో నిర్మాణాలు చేపట్టకుండా కాపాడాలని యు.డి. హుసేన్ బీ భర్త.యు.డీ. కుళ్ళాయప్ప సోమవారం ఆర్డిఓ ఆనంద్ కుమార్‌కు తన బాధను తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ సోమందేపల్లి పొలం సర్వే నెం. 145-1 విస్తీర్ణం ఎ.4-87 సెంట్లు భూమిలో గత 20 సంవత్సరాలుగా వేరుశనగ, కందిపంట, టెంకాయి చెట్లు, మామిడి చెట్లు, సపోట, జామ చెట్లు మరియు ఇల్లు నిర్మించుకుని చెట్లను సంరక్షించుకుంటు వ్యవసాయం చేసుకుంటు అనుభవములో వుండి జీవనము కొనసాగిస్తున్నాము. ఇలా వుండగా ఇందులో కొంత భాగం భూమి ఎస్.ఎస్.ఎస్. కాలువకు పోయినపుడు ఉమ్మడి అనంతపురం కలెక్టర్‌కు అర్జి పెట్టుకోగా అప్పుడు జిల్లా కలెక్టర్ మండల సర్వేయర్‌కు రెఫర్ చేయగ మండల సర్వేయర్ వచ్చి సర్వే చేసి ఒక ఎకరాకు ఎంజ య్మెంట్ స్కెచ్ ఇచ్చినారు. 2015 సంవత్సంలో 1 ఎకరంకు పట్టా ఇచ్చినారు. అందులో చెట్లు పెంచుకుని ఇల్లు కట్టుకుని వ్యవసాయం చేసుకుంటు అనుభవములో వుండి జీవనము కొనసాగిస్తున్నాము. ఈ భూమిని మేము మరల సర్వే చేయించగా 2ఎకరములు ఉన్నట్లు తేలింది. ఈ భూమికి 1బి, అడంగల్ పొందు టకు సోమందేపల్లి ఎం.ఆర్.ఓ ని అనేక మార్లు సంప్రదించిన ఫలితం లేక పోవడంతో మేము ఈ విషయమైది. 18.06.2020లో హేకోర్టులో పిటిషన్ వేసినాము. డబ్ల్యుపి. 10225/2020.ఇలా వుండగా ఆగస్టు 2025లో గొల్ల మహేష్, గొల్ల రాజ గోపాల్, గొల్ల గోపాల యాదవ, ముత్యాలయాదవ, ఓబులేశు, మైలార్ యాదవ, మరికొంతమంది వ్యక్తులు వచ్చి ఇక్కడ కమ్యూనిటి హాల్, గుడి కడతాము అని రాత్రికి రాత్రి ఒక షెడ్ వేసినారు. ఈ భూమి విషయం తీర్మానం అయ్యేవరకు ఇక్కడ ఎటువంటి కంస్ట్రక్షన్ చేయకుండ పెనుకొండ సివిల్ కోర్టును ఆశ్రయించి కేసు వేసినాము ఓ.ఎస్. నెం.287/2025 ఈ విషయము కోర్టులో పరిష్కారం అయ్యేవరకు ఈ భూమిలో ఎటువ ంటి నిర్మాణ పనులు జరుగకుండ పైన పేర్కొన్న వ్యక్తులు అక్రమణ చేయంకుండ తగిన చర్యలు తీసుకొనవలెనని మరియు సోమందేపల్లి తహసీల్దార్ కి, సొమండపల్లి సబ్ఇన్స్పెక్టర్ కి, ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశాడు.

గురుకుల పాఠశాలలో

జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన

జిఎస్టి తగ్గిందో విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు వివరించాలన్నారు. కిరాణా వస్తువుల పైన 13 శాతం వరకు జీఎస్టీ పొదుపు నిత్యావసరాలు వస్తువులు పైన 13 శాతం,ఆరోగ్య,జీవిత బీమాపైన 18 శాతం దుస్తులు,పాదరక్షలు ఏడు శాతం,స్టేషనరీ పైన ఏడు శాతం,మందులు పైన ఏడు శాతం జిఎస్టి తగ్గినట్లు వివరించారు. ప్రతి పేద,మధ్యతరగతి

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని దొమ్మరహట్టి వద్ద ఉన్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం ఎంఈఓ శ్రీధర్ విద్యార్థులు తల్లిదండ్రులకు జీఎస్టీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపి వస్తువుల పైన కుటుంబానికి సుమారు 15000 వరకు ఆదావుతుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ప్లకార్డులతో నినాదాలు పలికించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్ప విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి ఫ్రిడ్జ్ వితరణ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమానికి సోమవారం దాతలు ఫ్రిడ్జ్ వితరణ చేశారు. దాతలు ముందుకు వచ్చి 35 వేల రూపాయలు విలువచేసే ఫ్రిడ్జ్ ను ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అగాపే ఆశ్రమంలో కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు, పెరుగు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్ లేక ఎన్నోసార్లు పాడవడం జరిగింది. ఆశ్రమానికిఆర్థికంగా ఇబ్బందిగా ఉండటం వలన తేలేకపోయాం. ఇలాంటి తరుణంలో దాతలు ముందుకు వచ్చి మా ఆశ్రమానికి ఫ్రిడ్జ్ ఇవ్వడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు దాతలు ముందుకు వచ్చి ఫ్రిడ్జ్ ఇచ్చినందుకు వారికి.ఆశ్రమం లోని వారందరూ కృతజ్ఞతలు తెలిపారు.

8న పాలకమండలి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నే మకల్లు ఆంజనేయస్వామి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం8న బుధవారం ఉదయం 10 గంటలకు సభ్యులుగా నియమితులైన వారు ప్రమాణ స్వీకారం ఉంటుందని సోమవారం ఆలయ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆలయ పాలకమండలి సభ్యులుగా నియమితులైన, ఎస్. టి. శ్రీనాథ్, పద్మ, హనుమేష్, నారాయణప్ప, రామాంజనమ్మ , తిప్పమ్మ, వాణి, హరి జనలక్ష్మి, హనుమంత్ రెడ్డి, రామాంజనేయులు, అనిల్ కుమార్ చార్యులు, ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సూపర్ జిఎస్టి సూపర్ తగ్గింపుపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-యాడికి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపుపై తహసిల్దార్ కార్యాలయం నుండి తహసిల్దార్ ప్రతాపరెడ్డి, సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులు నాగ మునిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది ,డిప్యూటీ ఎంపీడీవో శశికళ ఏవో నాగేశ్వర్ రెడ్డి నాయకులు అధికారులతో కలిసి సోమవారం వెలుగు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ జిఎస్టి సూపర్ తగ్గింపు పై కరపత్రాలను విడుదల చేసి, ప్రజలకు అవగాహన కల్పించారు. వెలుగు కార్యాలయంలో పొదుపు సంఘాల మహిళలకు జీఎస్టీ తగ్గింపు పై ప్రభుత్వాల ద్వారా చేకూరుతున్న లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిష్టప్ప వెలుగు ఏపీఎం చంద్రశేఖర్. ఏపీ ఓ మద్దిలేటి, పాల్గొన్నారు.

జీఎస్టీపై గ్రామస్తులకు అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ 2.0 సంస్కరణలపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీఎస్టీ అంశాలు, తగ్గింపు ధరల గురించి మాజీ ఎంపీపీ సుంకరత్నమ్మ గ్రామస్తులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 ద్వారా పొందగలిగే లాభాలు, నిత్యావసర వస్తువులపై తగ్గింపులు, సాధారణ ప్రజలకు అందే సౌకర్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీరాములు, సచివాలయ ఉపాధి హామీ, ఐకెపి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయరాదు

స్పందన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా

విశాలాంధ్ర-ధర్మవరం: బాలల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అశ్రద్ధ వహించరాదని స్పందన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణ బాల బాలికలకు జాతీయ బాలల ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలలకు ఆరోగ్యంతో పాటు పోషక ఆహారం, వారి భవిష్యత్తుకు రక్షణను లక్ష్యంగా తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు. పుట్టినప్పటి నుండి బుద్ధి వచ్చేంతవరకు పెంపకం విషయంలో, ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనపరిచినప్పుడే కుటుంబంలోని పిల్లలు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకుంటారని తెలిపారు. అంతేకాకుండా పెద్దల పట్ల గౌరవం, మంచి అలవాట్లు ఉండాలని తెలిపారు. అంతేకాకుండా పిల్లలు బయటకు వెళ్ళినప్పుడు చెడు సహవాసం లేకుండా చూస్తూ, పిల్లల విషయంలో అనుక్షణం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఇక పిల్లల ఆరోగ్య విషయానికి వస్తే, నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులపై అనుకూలంగా ఉన్న హాస్పిటల్ లలో వైద్య చికిత్సలను అందించాలన్నారు. అదేవిధంగా చదువు పట్ల, ఆరోగ్యం పట్ల, పెంపకం పట్ల సమన్వయ రీతిలో, అందరికీ ప్రేమను పంచినప్పుడే ఆ కుటుంబంలోని పిల్లలు ఉత్తమ పౌరులుగా ఉంటారని తెలిపారు. పిల్లల యొక్క తిండి విషయంలో బయట కనపడే ఏ తిరుబండారాలను కూడా అలవాటు చేయరాదని, అలా చేస్తే అనారోగ్యాలను కొని తెచ్చుకున్నట్లే అవుతుందని తెలిపారు. కావున కుటుంబములోని తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ సుఖవంతమైన జీవితాన్ని గడపాలని తెలిపారు.

మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలో ములకలేడు గ్రామానికి చెందిన వైయస్సార్సీపి కార్యకర్త పెద్దన్న గారి శివన్న అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని మండల పార్టీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాయుడు, తాలూకా బూత్ అధ్యక్షుడు బోయ తిప్పేస్వామి మృతి చెందిన శివన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని వారు కుటుంబ సభ్యులకి భరోసా ఇచ్చారు. దహన సంస్కారాల కోసం 5000 రూపాయలు వారి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ములకలేడు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టుబడి మన్సూర్ ఉపాధ్యక్షులు టీఎం వీరన్న, మాజీ డీలర్ రాజన్న, శ్రీనివాసులు మండల ఉపాధ్యక్షులు ఆనందమూర్తి వన్నూర్ స్వామి చిరంజీవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కాశీ విశాలాక్షి సహిత కాశీ విశ్వనాథ స్వామి పల్లకి సేవ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి ఆలయంలో భక్తాదులు, దాతల ఆధ్వర్య ంలో ఉయ్యాలోత్సవం పల్లకి సేవను నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు, కైప ద్వారకనాథ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ భక్తాదుల మధ్య ఉయ్యాలోత్సవంతో పాటు పల్లకి సేవ వంటి కార్యక్రమాలు అత్యంత శ్రద్ధభక్తితో నిర్వహించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పల్లకిసేవ ఉత్సవానికి ఉభయ సేవకర్తలుగా కొత్తకాపు రామకృష్ణారెడ్డి వీరి ధర్మపత్ని ఓబులమ్మ కుటుంబ సభ్యులు సహకారంతో కార్యక్రమం నిర్వహించామని, అనంతరం వారి పేరిటన ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులతో ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌పై ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం అర్థశాస్త్రం, వాణిజ్య విభాగం అధ్యాప కులు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల వినియోగదారులకు కలిగే ప్రయోజనాల వివిధ స్లాబ్స్, వస్తువుల పన్ను రేటుపై వినియోగదారులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణ, అర్థశాస్త్రం అధ్యాపకు లు అయ్యన్న వాణిజ్య విభాగం అధ్యాపకులు సిరాజ్ అలీ ఖాన్, అధ్యాపకులు కృష్ణవేణి ప్రభాకర్, రమేష్, నాగేంద్ర, వెంకటేశులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గంగన్న మృతికి సంతాపం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఎర్రాయప్ప గారి గంగన్న సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా నాయకులు రాకెట్ల అశోక్ కుమార్, వైసీపీ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసి ఎర్రిస్వామి, గ్రామానికి వెళ్లి గంగన్న భౌతిక గాయానికి నివాళు లర్పించారు. గంగన్న మృతి వైసిపి పార్టీకి తీరని లోటని ఈ సందర్భంగా వారు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గంగన్న భార్య లలితమ్మ గతంలో గ్రామ సర్పంచికి కూడా పోటీ చేశారని తెలిపారు. అనంతరం గంగన్న కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఏపీఎన్జీజీఓ అనంతపురం నగర కార్యదర్శి పి.శ్రీధర్ బాబు అన్నారు. రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఏపీ ఎన్జీజీఓ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ఎన్నో సమస్యలున్నాయని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ప్రభుత్వంతో సామరస్య పూర్వక సంబంధాలు నెలకొల్పుతామన్నారు. అపరిష్కృత సమస్యలు త్వరలో పరిష్కార మయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణ, సి.హెచ్.ఓ శివప్రసాద్ సూపర్వైజర్లు అరుణ, నరసింహారావు, ఫార్మసీ ఆఫీసర్ మూర్తి, సచివాలయ ఏఎన్ఎంలు, 30 మంది వరకు సభ్యత్వ నమోదు చేయించుకున్నారు.

చలో తిరుపతి

సమ్మె పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక విద్యుత్ కార్యాలయంలో చలో తిరుపతి సమ్మె కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను విద్యుత్ శాఖ ఏడి నాగేంద్ర ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడి నాగేంద్ర కుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తారీకు జరగబోవు సమ్మె కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెఎసి.రాంప్రసాద్,షాషావలి మైనుద్దీన్,బద్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతోత్సవానికి ఆహ్వానం

విశాలాంధ్ర - అగళి : ఈనెల 7 న పుట్టపర్తి లోని ఎ పి జె అబ్దుల్ కలాం షాదీమహల్ ఫంక్షన్ హల్ లో చేపట్టే వాల్మీకి జయంతోత్సవానికి హాజరు కావాలని జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్ ను సోమవారం అయన స్వగృహం లో వార్డెన్ సికిందర్ బాషా కలిసి ఆహ్వానించారు. ప్రభుత్వ లాంచనంతో వాల్మీకి మహర్షి జయంత్తుత్సవాలను నిర్వహించాలని ఆదేశించడం విధితమే. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ వేడుకలకు వాల్మీకులను ఆహ్వానించే పనిలో అధికారులు నిమిగ్నమైనారు. ఇందులో భాగంగా మండలంలోని వాల్మీకులను హాస్టల్ వార్డెన్ సికిందర్ బాషా ఆహ్వానిస్తున్నారు. కోడిపల్లి గ్రామంలో సీనియర్ టీడిపి నాయకులు జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులను వార్డెన్ సికిందర్ బాషా ఆహ్వానించారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌పై అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలంలోని గుటూరు, దుద్దే బండ గ్రామపంచాయతీ ల నందు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ కృష్ణ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అనే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు అవగాహన కార్యక్రమం ఉన్నందున ఆయన పాల్గొని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వలన వస్తు ధరలు తగ్గడంతో ప్రజలకు ఎంత సొమ్ము పొదుపు అవుతుంది అనే విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు, ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు పోతిరెడ్డి, రామకృష్ణ,కూటమి నాయకులు అంగన్వాడి ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని బిజెపి స్టేట్ ఉపాధ్యక్ష మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు రామచంద్రారెడ్డికి జన్మదినకు కేక్ కట్ చేసి సెల్వ క ప్పి పూలమాలలో సత్కరించారు.